## ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

# ఆంధ్రసీమలో సుందర నగరం
# కగల రాజమహేంద్రవరం

రచన
డాక్టర్ పి. వి. పతి

గోదావరికి పొగాణికి మైన పేరు గౌతమి. భిద్రాద్రివద్ద దీనిని వృద్ధగంగ అని వ్యవహరిస్తారు. సముద్రానికి 40 మైళ్ళ దూరంలో గోదావరి అతి విశాలంగా సముద్రాన్ని పోలిన ఒక సరిస్సువలె కనబడుతుంది. ఈ ప్రాంతంలోనే దీనికి అఖండ గోదావరి అనే పేరు స్థాపితమయింది.

నది ప్రవాహపు గుది బుజిలీలో ఒక ప్రాచీన దేవాలయం తగులుతుంది. దానిలో శివలింగంవున్నది. ఈ రోటిపై ద్విపద లక్షలాది శిలలు కనబడుతాయి. పాండ్యులు వీటన్నిటిని శివలింగాలుగా భావిస్తారు. వీటినే "రోటిలింగాలు" అంటారు.

ఈ దేవాలయం సమీపాన ఎక్కడైనా నిలబడి నదివంక చూడండి. చాలా మనోహర దృశ్యంగా కనబడుతుంది. ఈ నది వొడ్డునే రాజమహేంద్రవరం కనబడుతుంది. ఆ దృశ్యం మిమ్మల్ని ఆకర్షించి, నగరంవైపునకు తోడ్కొని పోతుంది. మీరు హిందువులైతే కోటిలింగాలవద్ద నదిలో మునుపు స్నానమాచరిస్తారు. మీరు కేవలం ఈ ప్రాంతం చూడవచ్చినవారైతే ఊళ్ళోకి వెళ్తారు. మీరు వందనంచేసినా, చెయ్యకపోయినా గోదావరికి లక్ష్యం లేదు. శతాబ్దాల తరిబడి కోట్లాది యాత్రికులు ఇక్కడకువచ్చి, గోదావరిపట్ల తమ భక్తి ప్రపత్తులను వెలిబుచ్చుతూనే వున్నారు.

ఈనాటికీ అలా అసంఖ్యాకయాత్రికులు వస్తూనేవున్నారు.

మీరు నగరంలో ప్రవేశించగానే జన సమ్మర్దంగల వీధులు, యిరుకు సందులు, బళ్ళు, మోటార్లు, రిక్షాలు మున్నగు వాటితో కిటకిటలాడే రహదార్లు కనబడుతాయి. అంతా గడబిడగా వుంటుంది. నదివద్దకు తిరిగి పారిపోదామా అని వప్పన మీకు తోస్తుంది. "గూడపుకొండలు నునుపు" అనే నానుడికూడా మీకు జ్ఞాపకమస్తుంది. అంటే రాజమహేంద్ర చక్కనివూరు కాదని కాదు. రాజమహేంద్రుని కాలంనాటినుంచీ కూడా అది వాణిజ్య కేంద్రంగా ప్రముఖ స్థానం ఆక్రమిస్తూనే వున్నది. నదియొడ్డున ప్రస్తుతం పాఠశాలవున్న స్థలమే విశ్రాంతి మేడ అని అక్కడి వారు చెబుతారు. సదవ శతాబ్దంలో రాజమహేంద్రవరంలో అందరి చుంబితి సౌధాలుండేవని ప్రతీతి.

ఆంధ్ర సాహిత్యానికికూడా యిది జన్మస్థలం. ఈనాటి ఆంధ్ర ఆస్థాన కవి జన్మస్థలంకూడా రాజమహేంద్రవరమే. తూర్పు చాళుక్యుల కాలంలో పండితప్రకాండులకు మకుటప్రాంగవులకు, పరాక్రమశాలురకు రాజమహేంద్రవరం నిలయమని ప్రతీతి. ఈ నాటికీ ఆ ప్రాంతంలోని వారిందరు క్రయ విక్రయాలకై రాజమహేంద్రవరమే చేరుకొంటారు.

మెయిన్‌రోడ్డు కిరువైపులా కలదుకాణాలన్నీ ఎప్పుడూ కొనుగోలుదార్లతో కిటకిటలాడుతూనే వుంటాయి. పరిశ్రమల ప్రభావంకూడా ఈ నగరంపై కనబడుతుంది. అన్ని దుకాణాలలోను అల్యూమినియం సామాను పుష్కలంగా కనబడుతుంది. రాజమహేంద్రవరం సమీపాన్నే లోపూపు రేకుల ఫ్యాక్టరీవున్నది. పరిసరాలలోనే పొగాకు కంపెనీకూడా వున్నది. విద్యుచ్ఛక్తి సంపదికీ కొండపైన సబ్‌స్టేషన్ వున్నది.

ప్రస్తుతం థర్మల్ స్టేషన్‌ల ద్వారానే విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది. ఇకముందు మాచ్ ఖండ్ ద్వారా సరఫరా అవుతుంది.

ఏమేడపైనుంచి అయినా నగరాన్ని తిలకించండి. మద్రాసులో జార్జిటౌన్ ప్రాంతాన్ని చూసినట్టు వుంటుంది. అయితే జార్జిటౌన్‌లో గోదావరిలేదు—అంతే భేదం.

వీధులలోకి రాగానే మొదట మీకు చింత కలిగించే విషయం—నగరం పరిశుద్ధంగా వుండబడకపోవడం. ప్రధాన మార్గంగుండా వెళ్తే మీరు పొర్కుకు చేయకమంటారు. అక్కడనే నవ్యాంధ్ర నిర్మాత శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులుగారి కాంస్యవిగ్రహం మీకు దర్శనమిస్తుంది. అక్కడి వీధులలోనే వీరేశలింగంగారికేర ఒక పాఠశాలవున్నది. నగరంలోని కొన్ని విషయాలు విశాలంచేసి, పారిశుద్ధ్యం విషయమై కొంతశ్రద్ధ తీసికొని, గోడదక్కిన, వీధులపక్కన వుండే చిల్లర దుకాణాలను ఎత్తివేసి, విద్యుచ్ఛక్తి తీగెలను భూగర్భంలో యేర్పాటుచేస్తే రాజమహేంద్రవరం ఎంతో అందంగా కనబడుతూ, ఆంధ్రరాష్ట్రంలోని సుందర నగరంగా విఖ్యాతి కెక్కుతుంది.

వాతావరణం అనుకూలంగా వున్నప్పుడు గోదావరి రేవు ఎప్పుడూ కిటకిటలాడుతూనేవుంటుంది. నదిపై పడవలలో చుట్టుపట్ల గల పల్లీ పట్టణాలకు వెళ్ళడానికి అనేకమంది ప్రయాణీకులు గుమిగూడుతూవుంటారు. లాంచీలపై ఖులాసా ప్రయాణాలనుకూడా యిక్కడ ఏర్పాటు చేస్తూవుంటారు. ఈ విషయంలో యింకా ఎక్కువ కృషిచేస్తే, నదీవిహారం అనేక మందిని ఆకర్షిస్తుందనడంలో సందేహంలేదు. వాతావరణం అనుకూలంగా వుండేటప్పుడు యాత్రికుల నిమిత్తం పడవలయిస్కూడా తయారుచెయ్యవచ్చు. ఈ నది జలాలపై విశ్రాంతి తీసికోడం ఎంతో ముచ్చటగా వుంటుంది.

ప్రాచీన కాలంలో వలెనే ఈ నాడు కూడా రాజమహేంద్రవరాన్ని సుందర పట్టణంగా చెయ్యవచ్చు. ఇందునిమిత్తం పౌరులు, అధికారులుకూడా కృషి చెయ్యాలి. గోదావరి తన సహజ సౌందర్యాన్ని కాపాడుకొన్నట్లుగానే వారు పట్టణ సౌందర్యాన్ని కాపాడుకోవాలి.

[చిత్రాలు 10 వ పేజీలో]

# హిమపర్వత పంక్తిలో రానున్న భూకంపాలు

మరి 200 సంవత్సరాలలో హిమాలయ పర్వత ప్రాంతంలో పట్టణాలను, జిల్లాలను తుడిచి పెట్టగలంత తీవ్రమైన భూకంపం 25 సార్లు జరుగనున్నదని డాక్టర్ ఎస్. కె. బెనర్జీ కలకత్తాలో గత గురువారంనాడు వెల్లడించాడు.

భూకంపాలపై పరిశోధనలు జరుపుతున్న డాక్టర్ బెనర్జీ "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ గత రెండు యూరు శతాబ్దాలలో ఆ ప్రాంతంలో జరిగిన భూకంపాలు ఆధారంగా ఈ జోస్యం చెబుతున్నానన్నాడు.

గత రెండు శతాబ్దాలలోను హిమాలయ ప్రాంతంలో 25 సార్లు భూమి కంపించిందని, వచ్చే రెండు శతాబ్దాలలో కూడా ఇట్టి ప్రమాదమే సంభవించగలదని ఆయన అన్నాడు.

"హిమాలయ ప్రాంతంలో నెలకు మూడు నాలుగు సార్లు భూమి కంపిస్తుంది. అంటే సగటున సంవత్సరంలో 1200 సార్లు భూకంపన జరుగుతుంది. అయితే, అవి చాలా చిన్న భూకంపాలు. శాస్త్ర పరికరాలవల్లనే వాటిని తెలుసుకొని వీలౌతుంది. స్థానిక ప్రజలే భూకంపం జరిగినట్టు తెలుసుకొనలేరు." అని డాక్టర్ బెనర్జీ పేర్కొన్నాడు.

డాక్టర్ బెనర్జీ కలకత్తా సమీపానగల జాదవ్‌పూర్‌లోని ఇంజనీరింగ్, టెక్నాలాజికల్ కాలేజీలో గణిత శాస్త్రాధ్యాపకుడుగా వుంటున్నాడు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్‌గా కూడా వ్యవహరిస్తూ హిమాలయ ప్రాంతం భూకంప సమస్యలను పరిశీలిస్తున్నాడు.

"ఆంధ్రప్రభ" విలేకరితో ముచ్చటిస్తూ ఆయన యిలా అన్నాడు:

"గత 200 సంవత్సరాలలోను హిమాలయ ప్రాంతంలో అత్యంత తీవ్రంగా—పట్టణాలను విధ్వంసం చేసేటంత, జిల్లాలను తుడిచిపెట్టగలంత తీవ్రంగా—25 సార్లు భూమికంపించింది. ఈ రెండు శతాబ్దాలలోను సుమారు 18 సార్లు తీవ్రంగా. భవనాలు పేక మేడలలా కూల్చగల, లేదా నేలను చీల్చివేయగల విధంగా భూకంపన జరిగింది. గోడలు పగిలి లేదా భూమి కొద్దిగా పగుళ్ళు వూపే విధంగా సాధారణ ప్రమాదాలు, కూడా సంభవించినవి.

"భవిష్యత్తులో ప్రకృతి ఇంతకంటే దయవలన గలదని భావించ వీలులేదు. అందువల్ల మరి రెండు శతాబ్దాలలో గత రెండు శతాబ్దాలలో జరిగినట్టి ప్రమాదాలే సంభవించగలవని ఆశించవచ్చు. అయితే, గత రెండు శతాబ్దాలతో ఒక మహా భయంకర భూకంపానికి మరొక మహా భయంకర భూకంపానికి మధ్య వున్న వ్యవధి మున్ముందు కూడా వుండగలదని చెప్ప వీలులేదు."

### హిమాలయాల పుట్టు పూర్వోత్తరాలు

హిమాలయ ప్రాంతంలో భూమి కంపించడానికి గల కారణాలను వివరిస్తూ డాక్టర్ బెనర్జీ ఇలా అన్నాడు:

"అక్షాంశరేఖ వైపుగా తిరుగుతున్న భూఖండంలోని కలిగిన కల్లోలం కారణంగా హిమాలయాలు గత ఏడు కోట్ల సంవత్సరాలలోను ఉద్భవించినవి. అంతకు ముందు ఇండియన్ ద్వీపకల్పానికి మధ్య ఆసియా పీఠభూమికి మధ్యవున్న టెథిస్ సముద్రం ఈ కల్లోలంలో అంతరించింది. కల్లోలానంతరం ప్రభవించిన హిమాలయాల పర్వత భాగంలో నిండి వున్న సముద్ర పంపులు వచ్చినవి. అస్సాం కొండలలోను, నేపాల్, బీహార్, పంజాబ్ కొండలు, కాశ్మీర్, బలూచిస్థాన్‌ల నడ్డ మధ్య పంపులు కాలేనవను. అదేవిధంగా మహా ప్రళయమైన భూకంపాలు సంభవించినవి.

"పై విధంగా పూడిపోయిన టెథిస్ సముద్ర గర్భంలోనే యిప్పుడు గంగ, బ్రహ్మపుత్ర, సింధునదులు ప్రవహిస్తున్నవి. అచటే అంబరిచుంబిత పర్వత శిఖరాలు, చూపుకు అందని అఖాతాలు వున్నవి. ఇటువంటి మండలాలలోనే భూమ్యాకర్షణ శక్తి భిన్నమైన ప్రదేశాలలోనే ఒత్తిడి విశేషం గావుండి భూకంపనకు కారణ భూతమౌతుంది.

"పై చెప్పిన వంపులలోనే భూమ్యాకర్షణ శక్తి భిన్నంగా వున్నట్టు శాస్త్రజ్ఞులు తెలుపుతూ కాలద్వారా తెలుసుకొన్నారు. ఆకర్షణ శక్తి విభిన్నంగావున్న మండలాల గర్భంలోఒత్తిడివల్ల రాళ్ళు పగలడం, తత్ఫలితంగా భూమి బ్రద్దలవడం జరుగుతుంది.

"ఇప్పటికీ హిమాలయ పర్వతి ప్రాంతం మొత్తంపై ఎక్కడో అక్కడ తరచుగా భూకంపాలు సూచనలు సార్లు భూకంపం జరుగుతుంది. అంటే సగటున సంవత్సరానికి 1200 సార్లు భూమి కంపిస్తుంది. వీటిలో ఎక్కువభాగం ప్రమాద రహితమైనవి. అప్పుడు భూమి అసలు కంపించినట్టే వుండదు. శాస్త్ర పరికరాలలోమాత్రమే ప్రమాదం కానవస్తుంది. స్థానిక ప్రజలే తమ కాళ్ళకింద నేల కదలినట్టు గ్రహించలేనంత సూక్ష్మంగా ప్రమాదంవుంటుంది.

"తీవ్రంగా భూమి కంపించినప్పుడే పౌరులు ఆ విషయాన్ని గ్రహించగలుగుతారు. 1950 ఆగస్టు 15 వ తేదీని అస్సాం ఈశాన్యకోసలో జరిగినది, 1934 జనవరి 15న ఉత్తర బీహార్‌లో జరిగినది మహా భయంకరమైన భూకంపాలుగా చెప్పవచ్చు.

1934 ప్రమాదంలో భూమి అడుగున దాదాపు 12 మైళ్ళలో రాళ్ళు పగిలినప్పుడు జనితమైన శక్తి అనేక కోట్ల యాటంబాంబుల శక్తితోసమానమైనది."

## ఇండియాలోని డిటెక్టివ్స్

### జూన్ 30 వరకు వున్న సంఖ్యా వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21—1957 ప్రివెంటివ్ డిటెన్షన్ శాసనం క్రింద 1954 జూన్ 30 నాటికి వివిధ రాష్ట్రాలలోను గల డిటెన్యూల సంఖ్యను హోం మంత్రిత్వ శాఖ నేడు ఇండియా ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించింది.

ఆంధ్ర, మధ్యప్రదేశ్, మద్రాసు, పెప్సూ, హైదరాబాద్, మైసూరు, టి-సి; హిమాచల ప్రదేశ్, కచ్, మణిపూర్, వింధ్య ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులలో డిటెన్యూలు లేనే లేదు. అస్సాంలో ఇద్దరు, బిహారులో 9, బొంబాయిలో 39, పంజాబులో 1, ఉత్తర ప్రదేశ్ 3, పశ్చిమ బెంగాల్ 18, మధ్య భారత్ 23, పెప్సూ 4, రాజస్థాన్ 2 సౌరాష్ట్ర 1, భోపాల్ 1, త్రిపుర 1, మొత్తం 104 మంది వున్నారు.

ఇండియా ప్రభుత్వం పత్రికాంజల నూనె మిత్రక ఎగుమతి విధానాన్ని సమీక్షించి ఒక లోపడ్డ 1954 డిసెంబరు నెలకూ ఎగుమతిని అనుమతించడానికి నిర్ణయించింది. ఎగుమతి వ్యాపారస్థులు విదేశ వ్యాపారులతో పబ్బుందం ఖాయపరుచుకున్న 4 నెలలలోగా ఒక రేవుల పద్దాల ఎగుమతి కంట్రోలు అధికారులు ఎగుమతికి లైసెన్సులు ఇస్తారు. ఒక్కొక్క వ్యాపారస్థుడు అరవై రేవులనుంచి 400 టన్నుల ఎగుమతి చేయవీలు లేదు.



న్యాయశాఖా మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని ఇటీవల భీమవరం పురపాలకసంఘం సన్మానించినప్పటి ఫోటో

# నాగమల్లి

రచన
భాస్కరం ప్రభాకరం

గదిలోకి గాలి వీస్తుంది. వెలుతురు ధారాళంగా వస్తుంది. పెద్ద పెద్ద కిటికీలూ, కిటికీలకి తెరలూ, తెరలమీద డిజైనులు! గదిలో సరికొత్త ఫర్నిచర్! తెల్లని పాలపుగుడ్డలాంటి పక్కా, పైన సన్నని దోమతెర! అక్కడ రేడియో!—అన్నీ వున్నాయి. శరీర సుఖానికి ఏ లోటూలేదు....కాని, నా మనస్సెందుకో ఏడుస్తుంది....నా కొడుకే కావాలి!....ఆ కిటికీలోంచి మా వేపే వొక నాగమల్లి చెట్టు కనపడాలి. నోజూ పొద్దున్నే వందలాది పూవులు పూయాలి! ఒక్క పువ్వుకూడానే కోనుకోను!....కన్నుల పండువుగా వుండాలంతే!

కానీ,....నాగమల్లి చెట్టేదీ?....

నాగమల్లి పూవుని విశ్వదయినా చూశారా?....అరిచేతి వెడల్పుంటుంది!.. ఆరు రేకలలాంటి దళసరి దళాలుంటాయి! పసుపూ పారాణి రేకలకి పూరెలుగూడా వుంటాయి! సుధ్యవొక పుష్పాసితె స్నేహితె స్నేహపైన కేసరాలశయ్య. ఆ శయ్యమీద చిన్న శివలింగం. ఆ శివలింగానికి పడగ పడుతూ వొక పూలకేసరాల చాందినీ. "ఆ నాగపాము పడగనీడను శివుడు తపస్సు చేస్తూంటాడా యేం?" అని. అని పిస్తుంది మొట్టమొదటిసారిగా మీ రా పువ్వుని చూసినట్లయితే....

ఈ శానిటోరియంలో ఎన్నాళ్ళుంటాలో తెలియదు. నేనక్కడ వుండలేను!

నాకు "నా" అనే వాళ్ళేమున్నారు ఆ ముసలమ్మ తప్పా? చిన్నతనంలోనే తల్లి దండ్రులను గోల్పోయిన దౌర్భాగ్యుణ్ణి! తన చేతులతో పెంచిన తన కొడుకునే రిగమింగి తినకు మిగిలిన తన మనుమణ్ణి నన్నొక్కణ్ణి మాత్రమే వున్న దా ముసలమ్మ.... నేను కూడా పోతే ఆ ముసలమ్మ కింకేమున్నో వుందా? ఏడవడానికి కన్నీటి చుక్కలు కూడా లేవు పాప మావిడ కళ్ళల్లో.

నాకు తెలుసు, ఈ శానిటోరియంకి రాకుండానే వుండాలిగాని వస్తే మళ్ళీ ప్రాణాలతో తిరిగి వెళ్ళడం అసంభవమని! ....క్షయను గురించి నా కెవరూ చెప్పనక్కర్లేదు....అది రాకూడదేగాని వస్తే తగ్గదు....మీరంతా ఎందరు డాక్టర్లయినా తీసుకురండి, ఎంత వైద్యమయినా చేయించండి!....బాబూ, యిక్కడ మా కందరికీ తెలుసు మే మాట్లేకాలం బతికేం అని....మేము వేదాంతులం....మే మిక్కడ మృత్యువుతో దోబూచులాడుతూ వుంటాం....మృత్యువు కోరలు చాచుకు మీదకు వస్తాంటే, మా చిన్న బలాన్నుపయోగించి వెనక్కి తోసేస్తూంటాం!....తాగిన మందు తాగకుండా, నాడీవ టానిక్ వాడకుండా వందలకొలదీ సీసాల ద్రవాలు తాగే ఆశాజీవులం!....

నేను జీనీని కాదనను!....డాక్టరు ఆ దొడ్డిలో నాగమల్లి మొక్క పాతించుకుంటానంటే వద్దన్నాడు.... అదీ నా బాధ!....నాకు నాగమల్లి అంటే ఎంత ప్రాణమో అతనికేం తెలుసు?

* * *

అసలు నాకు పూలంటే సరిదా!

చిన్నప్పుడు....మా ముసలమ్మ పూజ కోసం పారిజాతాలు ఏరుకొచ్చేవాడిని.... చెట్టునిండా పూలు!....తొడిసలని, ఆకులమీద, కొమ్మలమీద, నేలమీద.... అంతటా పూలు!....పూలమయం!....పారిజాతపు కొమ్మలు పట్టుకు వూపేవాడిని! ....పారిజాతానికి కితకితలెక్కువ!....పకపక నవ్వి నా నెత్తినిండా పూలుకురిపించి ....! పతీ ఆకునుంచీ వొక్కొక్క పువ్వు గాల్చి,....నేలంతా పారిజాతిమయం చేసేవేది!....పారిజాతాల నేలంతా కలియజూస్తే పలువరుసంతా కనిపించే పకపక నవ్వే నిష్పాప నవ్వు జ్ఞాపకం వస్తుంది నాకు!....

పూలంటే సరిదా నాకు!....

పూలల్లో ఏవి తలలో పెట్టుకుంటారో, ఏవి తలలో పెట్టరో తెలియని వయస్సు నాది....నాకు పదేళ్ళవుతుంది....పొద్దున్నే బడికెళుతూ గుడి పక్క కొలనువంక చూశాను....నీరు కనబడకుండా కలువ పువ్వులు!....చేబలంతి కలువ పూలు!.... చెరడేసే కలువ!....పుస్తకాలు గట్టుమీద పడేసి, నాలు లాంటి నాచుపట్టిన మెట్లమీదనుంచి జారి పుష్కరిణిలోకి దిగా. నుదిటి తింగా తగిలి....రాళ్ళకి కలువ పువ్వు కోసుకున్నాను! ఏళా మహాగుడుగు చేసి విజయంపొందిన వీరాగ్రేసరుడిలాగ గర్వంగా మొహం తిరువాత చాలాకాలానికి!....

అవి దసరాలు!.... నన్నూ, మా ముసలమ్మనీ పండగకి గుమ్మని రాజాడు మా మేనమామను!.... వెళ్ళాము....మా మామకు సేంటే ఎంతభిమానమో, అంత జాలి.... తల్లీ, దండ్రీ లేని అనాథుణ్ణని!....రేఖను నా కిచ్చి పెళ్ళిచేస్తానంటూండేవాడు!

రేఖ!....చిన్న పిల్లణ్ణించీ నన్ను "బావా బావా" అంటూ నా మీద ఎంతో అభిమానం చూపేది!....రేఖకు సైకిలు నేనేగా నేర్పాను! ఆడపిల్లలు సైకిలు తొక్కట మేమిటి?.... అయినా రేఖ పట్టుపట్టి నేర్చుకుతీరింది!

ఉండండి!....దగ్గొస్తోంది!....కొద్దిగా మంచినీళ్ళు తాగుతా!....

ఇదంతా, ఎందుకు చెపుతున్నానో అనుకోకండి!....ఈ అర్భకుడు చెప్పేవి కొంచెం వోపిగ్గా వినండి!

మరిచిపోతానా, ఆ రోజు!....పదహారేళ్ళ రేఖని సైకిలుమీద కూర్చోపెట్టి వెనుక్కాలే సైకిలు పట్టుకు పరుగెత్తాలి ఇరవైయేళ్ళ రేఖారం!....

నన్నే జనం కంట పడకుండా వూరవతల ట్రంకు రోడ్డుమీద నేర్చాలి సైకిలు!....

రేఖ సైకిలుమీంచి పడిపోయింది.

"పట్టావే! దెబ్బ తగిలిందా?"

"లేదులే!"

"అయినా నాదే తప్పు. బ్యాలెన్సు చెయ్యడం వచ్చింది కదా అనుకుని సైకిల్ వదిలేశాను."

"నీ తప్పులేదు బావా, పరధ్యానంగా వుండిపోయాను ఆ చెట్టువంక చూస్తూ. బావా! ఆ చెట్టుచూడు!....ఆ పూలు గమ్మత్తుగా లేవూ?"

అవును!....అవే, నా నాగమల్లిపూలు! ....దివినుండి భువికేగి వచ్చిన నగనకును మాలు!....అథమం వొక్క పువ్వయినా కోయాలి!....కోసి....ఆ వొక పువ్వు రేఖ తలలో పెట్టాలి!....కాని నాగమల్లి తలలో పెట్టుకుంటారా ఎవరైనా?....

అయినా అది కావాలనే కోరిక తీరి లేదు.!

పెట్టుకొని ఆ పువ్వు తీసుకెళ్ళి మా వరూధిని టీచర్‌కి యిచ్చాయ!....పక్కనున్న లూసీ టీచరూ వాళ్ళూ గొల్లుమని నవ్వేశారు "ఎక్కడేనా కలువ పూలు తలలో పెట్టుకుంటారుటోయ్?" అంటూ.... వరూధిని టీచర్ ఆ పూవు తీసుకుని "వాడు నిష్కల్మష హృదయంతో ఏ కానుక తెచ్చినా నేను పుచ్చుకుని తీరుతాను! ఇది తలలో ఎందుకు పెట్టుకోకూడదు?" అన్నారు. అంత పెద్ద పువ్వా తలలో పెట్టుకొని, నన్ను దగ్గరగా తీసుకుని నా బుగ్గమీద....ఈ కుడి బుగ్గమీద....ముద్దు పెట్టుకున్నారు....నూరేళ్ళు బతకమని దీవించారు.

అంటే.....ఇంకా.....డెబ్బయి నాలుగేళ్ళున్నమాట!....బతుకుతానా?....ఈ శానిటోరియంలో!....అయినాసరే, అది వరూధిని టీచర్ దీవన!....బతికితీరాలి!

* *

చెప్పాగా, నాకు నాగమల్లి పూవంటే ప్రాణమని?....ఎందుకని అడుగుతారా?.. అయ్యో! చాలా కథ వుంది....మళ్ళీ నా మనవరంతా కెలికినట్లవుతుంది!....

నేనసలు అందోళన పడకూడదంటాడు డాక్టరు!....విశ్రాంతి కావాలిట!....విశ్రాంతే!

* * *

మీకు జ్ఞాపకముందో లేదో....మా పూళ్ళో శివుని కోవెలకి ఆవతల వొక నాగమల్లి చెట్టుండేది....పారిజాతాలకోసం వెడుతూ ప్రతి రోజూ ఆ చెట్టుకింద నుంచునేవాడిని!.... ఆచెట్టు గలవారి అబ్బాయిని నోజూ బతిమాలుకునే వాడిని ఒక్క పువ్వైనా ఇవ్వమని.... "ఇవ్వనుపో" అనేవాడు....వొక్కరోజు కూడా అతను నా కివ్వలేదు!.... ఆరోజు నుంచీ నా నాగమల్లి....ఊహూ మాత్రమై.... నగన కుసుమైపోయింది!....

అయినా అది కావాలనే కోరిక తీరి లేదు.!

తరువాత చాలాకాలానికి!....

అవి దసరాలు!.... నన్నూ, మా ముసలమ్మనీ పండగకి గుమ్మని రాజాడు మా మేనమామను!.... వెళ్ళాము....మా మామకు సేంటే ఎంతభిమానమో, అంత జాలి.... తల్లీ, దండ్రీ లేని అనాథుణ్ణని!....రేఖను నా కిచ్చి పెళ్ళిచేస్తానంటూండేవాడు!

రేఖ!....చిన్న పిల్లణ్ణించీ నన్ను "బావా బావా" అంటూ నా మీద ఎంతో అభిమానం చూపేది!....రేఖకు సైకిలు నేనేగా నేర్పాను! ఆడపిల్లలు సైకిలు తొక్కట మేమిటి?.... అయినా రేఖ పట్టుపట్టి నేర్చుకుతీరింది!

ఉండండి!....దగ్గొస్తోంది!....కొద్దిగా మంచినీళ్ళు తాగుతా!....

ఇదంతా, ఎందుకు చెపుతున్నానో అనుకోకండి!....ఈ అర్భకుడు చెప్పేవి కొంచెం వోపిగ్గా వినండి!

మరిచిపోతానా, ఆ రోజు!....పదహారేళ్ళ రేఖని సైకిలుమీద కూర్చోపెట్టి వెనుక్కాలే సైకిలు పట్టుకు పరుగెత్తాలి ఇరవైయేళ్ళ రేఖారం!....

నన్నే జనం కంట పడకుండా వూరవతల ట్రంకు రోడ్డుమీద నేర్చాలి సైకిలు!....

రేఖ సైకిలుమీంచి పడిపోయింది.

"పట్టావే! దెబ్బ తగిలిందా?"

"లేదులే!"

"అయినా నాదే తప్పు. బ్యాలెన్సు చెయ్యడం వచ్చింది కదా అనుకుని సైకిల్ వదిలేశాను."

"నీ తప్పులేదు బావా, పరధ్యానంగా వుండిపోయాను ఆ చెట్టువంక చూస్తూ. బావా! ఆ చెట్టుచూడు!....ఆ పూలు గమ్మత్తుగా లేవూ?"

అవును!....అవే, నా నాగమల్లిపూలు! ....దివినుండి భువికేగి వచ్చిన నగనకును మాలు!....అథమం వొక్క పువ్వయినా కోయాలి!....కోసి....ఆ వొక పువ్వు రేఖ తలలో పెట్టాలి!....కాని నాగమల్లి తలలో పెట్టుకుంటారా ఎవరైనా?....

## చిన్నకథ

రూపినీ టీచర్ అన్నమాట సుత్తికొట్టిందిన ....ఎందుకు చెప్పుకోరూ—నిష్కల్మషమైన హృదయంతో సమర్పించిన కానుకనుగా!

సైకిల్‌కి స్టాండు వేసి చెట్లెక్కాను.... వెండుపూలు....సరిగ్గా....రెండే రెండు పూలు కోశాను.... ఒక పువ్వు రేఖ చేతిలో....రేఖ మాసి ఆనందించేటందుకు!.... ఒక పువ్వు రేఖ తలలోనికి, నేను మాసి ఆనందించేటందుకు!

రేఖని సైకిలెక్కించి వెనుకాలే పరుగెత్తుకు వళ్ళాను....ఇంటివరకూ....

నోజూ సాయంకాలం వెళ్ళేవాళ్ళం!.... ఆదేగోడ్డుమీద!.... ఆ నాగమల్లి చెట్టు దగ్గరికి....రెండుపూవులు కోసి తెచ్చుకునే వాళ్ళం!.... నాగమల్లి పువ్వు, పువ్వులా వుండదు! ....ఎవరో అమరశిల్పి కిల్పించిన ఒక కళా ఖండంలాగ వుంటుంది?....అది పూవుగాదు ఒక గాథ!....

ఆ దసరా పదిరోజులూ నాకూ, రేఖకీ నిజంగా పండగే!....నాకేఅనుకున్నాను.... రేఖకి కూడా ఆ పూవంటే ఎంతయిష్టం!

తెల్లారితే వెడతానగా....ఆ సాయంత్రం.... నా నాగమల్లి చెట్టుదగ్గర.... రేఖ నన్ను అడిగింది!

"బావా, రేపేనా వెళ్ళిపోవడం?"

"అవును!"

"ఇంకా నాలుగు రోజులుండకూడదూ?"

"ఎందుకుండాలూ?"

"అదికాదు, బావా, సైకిలు నేర్చుతున్నావుకదా, ఇంకా నాలుగు రోజులుంటే పూర్తిగా నేర్చుకోవచ్చునని."

"ఓహో, అయితే ఎవరు తొక్కాలో ఇందాక సైకిలెనరూ పట్టుకోకుండా, ఇంటినుంచి ఇంతవరకూ?"

"నిజంగా, సైకిల్ వదిలేశావా బావా?"

"ఇదుగో వొట్టు వొదిలేశా రేఖా!"

"....."

"ఇదుగో రేఖా, సిగ్గుగిగ్గూ పడకుండా సమాధానం చెప్పు. మీ నాన్న నీ పెళ్ళి ప్రయత్నంగానా చేస్తున్నాడా?"

"ఎదిగిన ఆడపిల్ల లున్నవాళ్ళు పెళ్ళి ప్రయత్నా లెందుకు చేసుకోరూ?"

"అదిగో, వేళాకోళా లాడకు! నువ్వు నన్నుతప్ప ఇంకెవర్నీ పెళ్ళి చేసుకుందుకు వీల్లేదమ్మాయ్! ఇప్పుడే చెప్పేస్తున్నా! మీ నాన్న ఒకవేళ నిన్నెవరికన్నా ఇద్దామని ప్రయత్నించాడా, తెల్లారితే పెళ్ళనగా, రాత్రి మా ముఠావాళ్ళతో వచ్చి, నీ కాళ్ళూచేతులూకట్టేసి, నిన్నిట్లా ఎత్తుకు పోయి పెళ్ళాడేస్తా! జాగ్రత్త."

"ఓహో, ఘటోత్కచుడిలాగ రాక్షస వివాహం అన్నమాట?"

"రాక్షసమో, గాంధర్వమో ఏదో వొకటి?"

"ఖంగారుపడకోయ్ బావా!" మా నాన్న నీ గురించే ఆలోచిస్తున్నాడులే!"

మరునాడే బయల్దేరి వచ్చేశాం. అప్పటికప్పుడే రేఖ నా హృదయంలో వొక రేఖాచిత్రం గీసింది....వచ్చేటప్పుడు రేఖ నా కొక బహుమానం ఇచ్చింది!..ఏమిటో చెప్పుకోండి చూద్దాం....అరె!....చెప్పలేరూ!....ఆ పువ్వండీ!....నా ప్రాణా

(మిగతా 4 వ పేజీలో)


అన్ని నొప్పులకు, బాధలకు

**తలనొప్పులు** మీకిరనుల్లో మేకులు దిగగొట్టినట్లుగాని లేక దిగుకుగా బందించినట్లుగాని బాధపెట్టుచున్నప్పుడు, అబాదము లిటిల్స్ ఓరియంటల్ బామ్‌తో ఉపశమింప జేసుకొనుడు.

**రొమ్ముపడిశములు** రొమ్ము మీద లిటిల్స్ ఓరియంటల్ బామ్‌రాచుకుని తరువాత తన్ని లేక ఫ్లానల్ వొక్కాను వత్తించి మీ రొమ్మును పడిశమునుండి కాపాడుకొనుడు.

**కీళ్ల వాతము** క్రిములు తత్సంబంధమైన విషములుదరక్తములో చేరుటవలన దేహారోగ్యముచెడుట. లిటిల్స్ ఓరియంటల్ బామ్‌తో మర్దనచేసినయెడల కీళ్లు దిగుసుకొనుట, కీళ్లలోనొప్పి చాలావరకుతగ్గిపోవును.

**గొంతునొప్పి** మొదట గోరువెచ్చని ఉప్పునీరు పుక్కిలించి, గొంతుమీద లిటిల్స్ ఓరియంటల్ బామ్ రాచి ఆ పిమ్మట తన్నిరుమాలు కప్పుడు.

**వాతశూల** మామూలుగా శిరసులో ఒక నాడి వెంబడిలాగు తీవ్రమైన శూలనొప్పి లిటిల్స్ ఓరియంటల్ బామ్ రాచి రగు వాత పేకిరాపుపేసినయెడల నొప్పితగ్గిపోవును.

**బెణుకులు** బెణికిన కీలుపై లిటిల్స్ ఓరియంటల్ బామ్ నెమ్మదిగా రుద్ది గట్టిగా కట్టువేయవలెను.

**నడుమునొప్పులు** వెన్నుక్రింది భాగము నడుమ కండరములను సవరించుటకును, నొప్పిని తొలగించుటకును లిటిల్స్ ఓరియంటల్ బామ్ బాగుగా మర్దన చేయవలెను.

లిటిల్స్
ఓరియంటల్ బామ్
తాకినంతనే ఉపశమనము

తయారు చేయువారు: లిటిల్స్ ఓరియంటల్స్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్, మద్రాసు, బొంబాయి, ఢిల్లీ.

COD/19

ఆస్టర్ మిల్క్ శాస్త్రరీత్యా తయారింపబడిన బిడ్డల ఆహారం. మరియు తల్లి పాలకు సమానంగా త

**గ్రహస్థితి:** మిథునంలో గురు, కేతువులు; సింహంలో సూర్య, బుధులు; కన్యలో శుక్రుడు; తులలో శని; ధనుస్సులో కుజ, రాహువులు; చంద్రుడు వృషభ, మిథున, కటక, సింహాలలో.

బంగారం ధర 24, 25 తేదీలలో పెరుగుతుంది.

మేలుకగ నూనె, పప్పు ధరలు 26, 27 వ తేదీలలో తగ్గుతవి.

**మేషం :** [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

డబ్బు చేతిలోనికి వచ్చేదారినిగురించి ఒక నిర్ణయం లేకుండా, పెద్ద వ్యవహారాలలో ప్రవేశించడం వల్ల అశాంతి ఎక్కువ అవుతుంది. ఇందువల్లనే మీరు తలపెట్టిన శుభసంతోష కార్యాలు సానుకూలపడకపోయినా, తృప్తిని కలిగించలేవు. వృత్తి, ఉద్యోగాలలో కొత్త అభివృద్ధికి అవకాశాలు కనబడుతున్నా, ఈ సందర్భంలో పెద్ద హోదాలలో వున్న కొందరు మీకు సహాయం చేయడానికి నిరాకరించవున్నా, కుటుంబంలోని చిక్కులు మిమ్ములను ముందుకు పోనీయవు. మొగమోటానికి పోయి ఇతరులకు లొంగడం మూలంగా మీ జీవన, గౌరవాలకు భంగం రాకుండా చూసుకోండి. 23, 24 తేదీలలో ప్రయాణాలు; రాబడికి విఘాతాలు.

**వృషభం :** [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

దేవుని దయవల్ల యోగకాలమే కాని, ఈ వారంలో తాత్కాలికంగా కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. గ్రహబలం బాగుండక పోవడంవల్లనే మీరు యే విషయంలోను ఒక నిర్ణయంతో వుండలేక పోతారు. ఆలోచనలు ప్రతి క్షణమూ మారిపోతూ వుంటవి. అందువల్ల, మీకు మీరే అపకారం చేసుకోవడం జరుగుతుంది. ఆప్తులకు సహాయం చేసే సందర్భంలో మీ మాటను మీరు కాపాడుకోలేకపోతారు. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. కుటుంబంలో కొన్నాళ్ళయించీ అడిగి వుంటున్న కలతలు బయటపడుతవి. సోదర బంధువులలో ఒకరిని గురించి వ్యవహారపు చిక్కులు, ధనహాని సంభవిస్తవి. ఇతరులకు హామీవుండడం మంచిదికాదు. 27, 28 తేదీలలో విలువగల వస్తువుల నష్టం; మనస్సుకు అంతులేని కలవరం.

**మిథునం :** [మృగశిర, 3, 4 పా ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీ చుట్టూవున్న వాతావరణం—మీ మిత్రులు, బంధువులు, నౌకరులు మొదలైన వారు— మీకు వ్యతిరేకంగా వున్నట్లు కనబడుతుంది. అందువల్లనే యెవరినీ నమ్మి, ఒక పని పురమాయించడానికి వీలు లేకుండా వుంటుంది. చేతికి అందనున్న ఫలితాన్ని తీసుకొని అనుభవించలేకపోతారు. ప్రయాణాలలో జాగ్రత్తగా వుండడం అవసరం. దుష్ట ప్రాణులవల్లగాని, ముక్కు మొదలైన వాటివల్లగాని గాయాలు మొదలైన ఉపద్రవాలు కలిగే సూచన లున్నవి. వృత్తిలో మీ అభివృద్ధికై సహాయంచేయగల వారున్నా, దైవికంగా అందుకొందరు అడ్డుపడతారు. డబ్బు చిక్కులు యెక్కువగా వుంటవి. 25, 26, 27 తేదీలలో వ్యవహారి జయం; ధనలాభం.

**కర్కాటకం :** [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

నియమాలకు కట్టుబడి వుండే వారికి గొప్ప భవిష్యత్తు వుంటుందనే విషయం మీరు మరచి పోకూడదు. ఈ వారం మిమ్ములను పరీక్ష చేసే సంఘటనలు కొన్ని జరుగుతవి. ధన సహాయం చేస్తామన్న కొందరు చివరి నిమిషం దాకా మిమ్ములను నమ్మిస్తారుగాని, చివరకు మీకు వారు సహాయం చేయలేక పోతారు. ఇంచుమించు కొన్ని ముఖ్య వ్యవహారాలు ఈవారం, ఒక దరి పట్టకుండా నిలిచిపోయేటట్లు కనబడుతున్నది. స్థానం మార్పుబును గురించి మీరు చేస్తున్న ఆలోచనలు ఈ వారం ఫలించవు. వ్యాపార ఉద్యోగాలలో వివాదాలు మొదలైన చిక్కులు బయలుదేరుతవి. శుభ కార్య ప్రయత్నాలు వాయిదా పడుతవి. 27, 28 లలో అధికారులవల్ల గౌరవం; పుణ్యకార్యాలు.

**సింహం :** [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

వృత్తి, వ్యాపారాలలో ఈ వారం చాలా ప్రోత్సాహకరంగా కనబడుతుంది. కొంత కాలం క్రిందట, చెదిరిపోయిన ప్రయత్నాలు ఇప్పుడు ఒక దారికి వస్తవి. కుటుంబంలోని దగ్గర ఆప్తులలో ఒకరి అనారోగ్యం మొదలైన చిక్కులవల్ల, కుటుంబ సంబంధమైన అశాంతి మనస్సును చికాకు పెట్టుతుంది. పిల్లల సంతోష కార్యాల ప్రయత్నాలు అంది వచ్చే అవకాశాలు కనబడుతవి. ఇండ్లు కట్టడం గురించి, భూములు కొనడం గురించి మీరు చేసే ఆలోచనలు సానుకూలపడతవి. కాని, డబ్బు ఖర్చు మీరు అనుకొన్న అంచనాను మించి పోతుంది. పుణ్య ప్రసంగాలు వింటారు. గౌరవ వృద్ధి గల కాలం. 23, 24 తేదీలలో మోసపోయి, నష్టపడడం; ప్రయాణంలో చిక్కులు.

**కన్య :** [ఉత్తర 2, 3, 4 పా. హస్త. చిత్త 1, 2 పా.]

గ్రహబలం కొంతవరకు అనుకూలంగా వున్నది గనుక వచ్చే చిక్కుల నన్నటినీ ఎప్పటికప్పుడు తొలగించుకొని ముందుకు పోగలుగుతారు. అయితే, వృత్తికి, గౌరవానికి చిక్కులు వచ్చే సంఘటనలు బహిరంగంగాను, రహస్యంగాను అనేకం వస్తవి. ఇందువల్ల విపరీతమైన అశాంతి కలుగుతుంది. కాని, ఫలితంలో అపకారం మాత్రం జరగదు. ఆనారోగ్యం మొదలైన చిక్కులకోసం డబ్బు అంతులేకుండా ఖర్చు అవుతుంది. వ్యవహారపు చిక్కులు కూడా వస్తవి. దేహసౌఖ్యం, మానసిక సౌఖ్యం తక్కువ. స్థిరాస్తి లావాదేవీలలో చిక్కులు యేర్పడుతవి. 24, 25 తేదీలలో డబ్బు రాబడి, విచారకర వార్తలను వినడం.

**తుల :** [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]



గౌరవానికి లోపం వుండదు గాని, దేహసౌఖ్యం, మనశ్శాంతి వుండవు. మీరు పెట్టే ఖర్చు, మీరు ఇతరులకోసం పడే శ్రమ, రక్తికీ రంగానికీ రావు. అంతే, గాకుండా, పైగా నిష్ఠూరపు మాటలు కూడా వస్తవి. డబ్బు ఇబ్బందులు మామూలుకన్నా ఎక్కువ అవుతవి. స్థిరాస్తి విలువగల వస్తువాహనాలు వీటికి చిక్కులు వస్తవి. దూరపు ప్రయాణాలు సాగవేరడానికి అడ్డంకులు కలుగుతవి. వ్యవహార సందర్భాలలో అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. ఆరోగ్యాన్ని శ్రద్ధతో కాపాడుకోండి ఇతరులతో కలిసి వ్యాపారం వృత్తి సాగించడంలో జాగ్రత్తగా వుండండి. లాటరీవంటి సాహసాలలో దిగవద్దు. 23, 24 తేదీలలో ధనహాని, కుటుంబంలో శ్రమ, కలహాలు.

**వృశ్చికం :** [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]



మాట పలుకుబడి, సంఘ గౌరవం పెరుగుతవి. ఇతరులవల్ల రావలసిన డబ్బు, ఆస్తి మొదలైనవి వస్తవి. కుటుంబంలో ఇంతకు ముందు వుంటూ వున్న అశాంతి తగ్గుతుంది. శుభ, సంతోష కార్యాల ప్రయత్నాలు ఒక నిర్ణయానికి వస్తవి. ఇతరులతో చేరి వ్యాపారం వంటి ధనార్జన ప్రయత్నాలు చేయడానికి, మిత్రులు మొదలైన కార్యాలాలు స్థాపించి పనులు ప్రారంభించడానికి ఇది అనుకూల కాలం. ఉద్యోగంలో స్థిరత్వం యేర్పడానికి దారులు కనబడుతవి. స్థానచలనం, ఆదాయవృద్ధి కూడా వస్తవి. గురువులు మన్న ఆప్తుల విషయమై ఆందోళనకరమైన వార్తలు తెలుస్తవి. కోర్టు వ్యవహారాలు ఫలించవు. ఇతరుల అభిప్రాయాలు ఖన్నంగా లా రన్పడతాయి.

# తారాబలం - చంద్రబలం

1954 ఆగస్టు 22 వ తేదీ ఆదివారంనుంచి ఆగస్టు 28 వ తేదీ శనివారంవరకు

**కుంభం :** [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం. పూ. భా. 1, 2, 3 పా.]

డబ్బు గాబడి విషయంలో యీవారం గతవారంకన్నా చాలా తృప్తికరంగా వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ వృద్ధితో బాధ్యతలు కూడా పెరుగుతవి. పిల్లల ఆరోగ్య క్షేమాల విషయంలో యీ వారం యెక్కువ జాగ్రత్తగా వుండడం అవసరం. మిగతా అన్ని విషయాలలోను యీ వారం ప్రోత్సాహకరంగా కనబడుతుంది. స్థిరాస్తి వృద్ధి చేసుకొనే ప్రయత్నాలలో అనుకూలత కనబడుతుంది. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. దైవచింతనతో, పుణ్య ప్రసంగాలతో కాలం గడుస్తుంది. విలువగల వస్తువు, వాహనాల విషయంలో జాగ్రత్తగా వుండడం అవసరం, 26, 27 తేదీలలో అనారోగ్యం; తిప్పట.

**మీనం :** [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

ఒక దరిన డబ్బు యిబ్బంది వుంటున్నా మీరు పైన పెట్టుకొన్న పెద్ద బాధ్యతగల పనులు ముందుకు సాగి పోతవి. ఇళ్ళు కట్టడం, భూములు కొనడం-ఈ పనులు కొంత శ్రమతో నెరవేరుతవి. వృత్తిలో ఆడంబరంతో కూడిన గౌరవం పెరుగుతుంది. ఇందుకు తగినంతగా ఆదాయం ఇప్పుడు పెరగదు. కాని, కొద్ది కాలం తరువాత ఆదాయం కూడా పెరుగుతుంది. యాత్రా ప్రయాణాలు నెరవేరుతవి. ఆరోగ్యం సరిగా వుండదు. స్త్రీలతో కలహాలు వస్తవి. భాగస్తులతో చేసే వ్యాపారంవంటి ధనార్జన ప్రయత్నాలలో చిక్కులు వస్తవి. 24,25 తేదీలలో పిల్లల శుభసంతోష కార్యాలు; డబ్బు రాబడి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి
147, మింట్ స్ట్రీట్, మద్రాసు 1.

# రూపవాణి

## సినేరియో ప్రాధాన్యం

### డైరెక్టర్ బిమల్‌రాయ్ అభిప్రాయాలు

"ఫిల్ముకు కథే ప్రాణం, కథే మూలాధారం—అది మంచిది కాకపోవడం వల్లనే ఫిల్ములు ఫేలవడం" అని చాలామంది వ్యాఖ్యానిస్తూ వుంటారు. కాని ఈ మాట సగంనుట్లుకే నిజం.

"అలా అని నేను కథను అంతప్రాధాన్యం లేదంటున్నానని భావించకూడదు. కథ చిత్రం విజయానికి ఒక పరీక్షా స్థానం. మంచి కథ దొరికితే యుద్ధంలో సగం గెలుపొందినట్లు.

"కథ దొరికిన తర్వాత దానిని చలనచిత్రంగా రూపొందించడంలోనే వుంది ఎంత కష్టమైనా. దానినే "ట్రీట్ మెంట్" అంటారు. నవలకు, నాటకానికీ, చలనచిత్రానికీ పోలికలు లేవు. మూడింటి ప్రకృతీ భిన్నమైనది. ఒక కథను చక్కని చలన చిత్రంగా రూపొందించాలంటే, ఆ కథలోని భావాన్ని, పాత్రలను, వాటి ఆదర్శాలను, వాటి సంఘర్షణలను ప్రేక్షకుల మనస్సుకు హత్తుకోపోయేటట్లు రెండు గంటల ప్రదర్శనలో మూడుపాయ్యాలంటే అనువరించవలసిన పద్ధతే వేరు.

"అలా అని చలనచిత్రంలో కెమెరా వల్ల సాధ్యపడే ట్రిక్ షాట్లు, కొత్త కొత్త కోణాలు, దేవకీబోస్ ఒకప్పుడు అన్నట్లు "జీవితమే ఒక రికార్డ్స్" అని నిరూపించే విధంగా హృదయం స్పందించిపోయే "కట్స్"—కోసం నేను తాపత్రయపడతానని అనుకోరాదు.

"డైసికిల్ థీఫ్", "ఓ పెన్ సిటీ"(ఇటాలియన్ చిత్రాలు), "లె ఎన్ ఫాంట్స్ డ్యు పారడైజ్" (ఫ్రెంచి ఫిలిం) సాంకేతికంగా అతి విశిష్టంగా వున్నా అవి రమణీయమైన కావ్యాలనడం సాహసంకాదు. హాలీవుడ్ నుంచి వచ్చే కొన్ని చిత్రాలు సాంకేతికంగా చాలాగొప్పగావుంటాయి. కాని హృదయాన్ని కదిలించవు.

"అసలు చిత్రంలోని ప్రతి అడుగు ఒక కళాఖండమే. ప్రతి అడుగుకూ "టెక్నిక్" ముఖ్యమే ఎంతమంచికథ అయినా లోపంలేని సినేరియో ట్రీట్ మెంట్ వల్లనే అది విజయం పొందగలదు. కథలో రచయిత ఎంతటి మహోన్నత స్థాయిని అందుకొంటే, నిర్మాత బాధ్యత దానిని నెలుగు నీడలలో నిలపడంలో అంత ఎక్కువవుతుంది.

"అయితే కథకు ముక్కస్య ముక్కగా కన్పించడం నిర్మాత లక్ష్యం కాకూడదు. దానివల్ల రచయిత యోభావాలను నిర్మాత ప్రేక్షకులకు సక్రమంగా తెలుపజాలడు.

"ఫ్రెంచి హీయోర్ట్ ఎలెక్ట్రో "యూలిస్" లోని చిత్రాలు చూడండి. అవి యూరోపుకి కొంచెం భిన్నంగానే వున్నాయి. అలాగే "హామ్లెట్" చూడండి. షేక్స్పియర్ నాటకాల విషయంలో నాకున్నవి అభిప్రాయాలు ఖన్నంగా లా రన్పడతాయి.

ఆలివర్ ఫిలిం టెక్నిక్‌ను, మానవహృదయాలలోని లోతుపాతులను, సంఘర్షణను, ఉద్రేకోద్వేగాలను అమోఘంగా ప్రదర్శించడానికి ఎంత అద్భుతియంగా ఉపయోగించుకొన్నదీ తెలుస్తుంది.

అలాగే "ఎ వాక్ ఇన్ ది సన్" చిత్రంలో కూడా. హోవర్డ్ బ్రాస్ (వాసిన నవల ఈ చిత్రానికి మూలం. దానికి తెర మీద ప్రాణం పోసిన నటి లెవిస్ మైల్‌స్టోన్. ఈయన యిచ్చిన "ట్రీట్ మెంట్" వల్ల—నవలకు నూతన ప్రాధాన్యం ఏర్పడ్డది.

అలాగే మంచికథ దొరికినప్పుడు దానిలోని ఉత్కృష్టతను మనోహరంగా రూపొందించడంలో దూరదృష్టిని, సమర్థతను ప్రదర్శించడం అత్యవసరం.

## చిత్రజగతి

శ్రీ రాజరాజేశ్వరీవారి "పక్షి బాయి" చిత్రం షూటింగ్ జరుగుతూ వుంది.

"స్వయంసిద్ధ" చిత్రం పూర్తికాగానే డైరెక్టర్ శ్రీ పి. పుల్లయ్యగారు "కృష్ణలీలలు" చిత్ర నిర్మాణానికి పూనుకొంటారని తెలుస్తూవుంది.

జనతావారి "పరివర్తన" చిత్రం సెప్టెంబర్ మొదటి తేదీ ప్రాంతంలో విడుదల కావచ్చుననుకొంటున్నారు.

ప్రతిభా పిక్చర్స్‌వారి "రేచుక్క" చిత్రంలో రాకుమారి పాత్ర ధరిస్తున్న కొత్త సినీతార సుమారి ప్రమీల ఈ నెల 19 వ తేదీని మద్రాసులోని తెలుగు ఫిలింపత్రికా రచయితలను పరిచయం చేసుకొనడంకోసం తన బసలో (12-అరియముత్తుఆచారి మే స్ట్రీట్, టిప్లికేన్) తేనీటి విందు చేసింది.

## కాళహస్తిలో గవర్నర్ కార్యక్రమం

కాళహస్తి, ఆగస్టు 19—ఆంధ్ర ప్రభుత్వ గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేది గారు చిత్తూరు జిల్లా పర్యటనలో కాళహస్తికి యీ నెల 30 వ తేదీన రానున్నారని తెలుస్తున్నది. వారు పాల్గొన్న గ్రామంలో కంచుపాత్రల ఫ్యాక్టరీ మాచి రాజారావు బంగళాకు వెడతారు. తరువాత శ్రీ కాళహస్తీశ్వరాలయానికి వెళ్ళి, పశ్చిమ జ్ఞానప్రసూనాంబదేవిని సేవించి పంచాయతీ పాఠశాలలో కాళహస్తి సంస్థానపు రాజు స్వాగత సభలో పాల్గొంటారు. తరువాత [illegible] తిరుపతికి [illegible] తిరుగు ప్రయాణం అవుతారు. [illegible] వున్న అభిప్రాయాలు [illegible] తెలుస్తాయి.

# నాగమల్లి

(3 వ పేజీ తరువాయి)

నికి ప్రాణం!....నా గగన కుసుమం....నా నాగమల్లి!....

* * *

ఇంటర్మీడియేట్లో ఫస్టుక్లాసూ వచ్చింది.... ఆంధ్ర యూనివర్శిటీలో అడుగుపెట్టా చేరాను చెరాను.

నాకూ, నాగమల్లికీ ఏదో పూర్వజన్మ సంబంధం వుంది. లేకపోతే అలా తిరిగి మళ్ళీ నా కిక్కడ ప్రత్యక్షం అవుతుందా?

అవుట్ గేటుదగ్గర.... టెన్నిసు కోర్టుకి వెనక.....మాథమాటిక్స్ డిపార్టుమెంటు ప్రక్కగా...జియోఫిజికల్ లేబరేటరీ వెనక....వొక నాగమల్లి చెట్టు!

బ్లాకు బోయ్ అప్పారావుకి నా మనసు తెలుసు....గోజూ వొక నాగమల్లి పువ్వు కోసి తెచ్చి....నా ఫ్లాటెక్ గ్లాసులో పెట్టి....ఆ గ్లాసు నా టేబిలుమీద పెట్టేవాడు!....నా రాని కోపంతో నా దగ్గర సినీమాకు డబ్బులు పట్టికెళ్ళేవాడు ప్రతిఫలంగా!....

కాని....ఆగండి....దగ్గొస్తోంది!....

అసలు పరీక్షలముందు ప్రారంభించిందీ దగ్గు! మొదట పొడిదగ్గు వచ్చేది!—క్రమంగా కఫం పడుతూ వుండడం, దత్తి వస్తుంది ఆయాసం రావడం జరిగేది....చివరి ప్రాక్టికల్ పరీక్షనాడు హాలులో ఆగకుండా వొక పెద్దదగ్గు తెరవచ్చి... నెత్తురు పడింది నోట్లోనుంచి!....

అదే మొదలు ఈ నరకయాతన....ఈ జీవిత సమరం....ఈ స్ట్రగుల్‌ఫర్ ఎగ్జిస్టెన్సు!....

డాక్టరు చెప్పాడు....నీకు విశ్రాంతి అవసరం అని....ఈ సంగతి మా మయ్యకు తెలియజెయ్యలేదు పంటనే....కింగ్ జార్జి హాస్పిటల్ లోకి వెళ్ళాను....ఏవో ఎక్సరేఫోటోలు తీశారు....

క్షయ ప్రారంభదశలో వుందనీ అన్నారు....

ఆ కాకూడు, నేలూ ఏకంకాలేదు!....నెత్తి మీద పిడుగుపడిపోలేదు!.... నేను అనుమానిస్తూనే వున్నాను....అల్లాగే జరిగింది!....

నాకు రేఖ వొక సమస్య అయిపోయింది. నా ప్రాణానికి ప్రాణమైన రేఖను గురించి బెంగపట్టుకుంది....నా నాగమల్లిని అడిగాను...."ఏమిటి నీ సలహా"అని....నాగమల్లి సలహా యిచ్చింది.... రేఖ జీవితం నాశనం చేయవద్దని.... రేఖని మరొకడికిచ్చి పెళ్ళి చేయమని....

మీరు నవ్వుతున్నారుకదూ!...నవ్వండి! ....కాని నా నాగమల్లి నాతో మాట్లాడుతుంది!....పడగి విప్పిన నాగుపాములతో నాతో పలుకుతుంది....సలహా యిస్తుంది!

నా జబ్బు సంగతి మామయ్యకు తెలియబరిచాను....రేఖని వొక చిరంజీవికిచ్చి పెళ్ళిచేస్తే నాకు సంతోషం అని వ్రాశాను....నన్ను మరచిపొమ్మని కోరాను....

* * *

రెండేళ్ళక్రితం నన్ను చూడడానికి వచ్చింది రేఖ....చేతిలో చంటిపాప!.... అచ్చంగా రేఖ పోలికే!....రేఖ భర్తకి సెలవు దొరకలేదుట!....నా సంగతి ఆయనకి తను చెప్పిందట!.... ఆయనకి నా మీద జాలికలిగి, నన్ను కనికరించి,....నన్ను చూడడానికి రేఖను పంపాడట!.... ఆ యనకి మనస్సులో శతకోటి నమస్కారాలు పెట్టుకున్నాను.

"నాగమల్లికి అంటుకట్టాలా, మొక్క పాతితే చాలా?" అని అడుగుతుంది నా రేఖ!

ఆయు కొకపువ్వు, పాపాయి కొక పువ్వూ, రేఖకొక పువ్వూ యిచ్చాను. రేఖ సెలవడిగి వెళ్ళిపోయింది....జట్కా ఎక్కగానే రేఖ చేతిలోనుంచి నాగమల్లిపూవు జారిపడిపోయింది....కర్రచక్రం పూవుమీద నుంచి తిరిగిపోయింది....పువ్వు పడినట్టు రేఖకి తెలియదు పాపం!....

నాగమల్లిలోని నాగు రాత్రి కలలో కొచ్చి బుసలుకొట్టింది.

* * *

ఏడాదయింది....ఈ గదిలోకి వచ్చి.... గదిలోకి గాలివీస్తుంది. వెలుతురూ స్తుంది. కిటికీలూ, కిటికీ తెరలూ, డిజైనులూ, ఫర్నిచరూ, సుఖకయ్యా, రేడియో అన్నీ హాయిగలవా వున్నాయి! శరీరసౌఖ్యానికి లోటులేదు! ....కాని నా మనసెందుకో ఏడుస్తుంది....నాకే మీ వొద్దు....ఒక టి చాలు.....కిటికీలోంచి చూస్తే నాగమల్లి చెట్టు కనపడాలి.....వొక పువ్వు కూడా తుంపుకోను.....నాకు పూలు కనబడుతూంటేచాలు.....

ఆ పాట వినండి!

"పోకు తెకు అంటితాని
పోక నిలిచిపోయె
వల్లని నీ చేయి తాకి
ఒళ్ళు మరచెనోయి.
అంతలోనె వాడిపోయె
అంతె చాలునోయి
ఒక్కసారి వినవోయి.
నా తుదిగీతి"

కృష్ణశాస్త్రి కాబోలు వ్రాశాడు.... అబ్బ.... నేను కృష్ణశాస్త్రిని భరించలేను.... అంతే తీయతేనియ బరువు మోయలేదీ బ్రతుకు!.....

వరూథినీ టీచర్ ఆశీర్వాదం ప్రకారం జతికి జారుపడితే నా కొడ్డిలిండా నాగమల్లి మొక్కలు మొలిపిస్తాను....పండలాది పూవులు పూయిస్తాను.

కాని....

ప్రయత్నిస్తాను అని నా సంశయం.... బహుశా లేనేమోని భయం.. నే చచ్చిపోతే.. నే చచ్చిపోతే వొక్క నాగమల్లి మొక్క నాటించుకోండి....

# రేడియో

(ఆగస్టు 23, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ॥ 6.55 స్వాగతం; 7.0 (తె. వా); 7.15 మద్రాసు బి వలె; 7.30 మద్రాసు వలె; 8.0 (ఆ. వా); మధ్యాహ్నం 12.3 కార్మికుల పాఠశాల విద్యార్థులకు-బాల సాహిత్యక వర్గము: గూడపాటి నారాయణ కవి-ప్రసంగం, టి. రామచంద్ర; బృందగానం – కె. టి. పి. టి. బాలికోన్నత పాఠశాల; 1.0 మద్రాసు బి వలె; 1.30 ఫ్రెంచు ఎ వలె; 1.40 (హిం. తె. వా); 2.0 మద్రాసు బి వలె; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం (ఆం); 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు-విషయములు: శతపాదులు, శతసహస్రపాదులు-ప్రసంగం; గద్యకథ: నలుగురు స్నేహితులు, ఆటపాటలు; సాయంత్రం 5.30 సాగి వెంకటేశ్వరరావు (గా); 5.0 సంగీత శిక్షణ; 6.15 ప్రాంతీయ వార్తలు; 6.25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.30 గ్రామస్థుల కార్యక్రమం-విశేషాలేమిటి? రాజ్యానికి రైతు జీవగర్ర: పాట; పంటల పోటీలు-నిర్వహణ: డి.వి. రెడ్డి; అధునాతన కల్పనలు: పరిమానందయ్య శిష్యులు, ప్రసంగం – ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం – త్యాగరాజ సంకీర్తనలు: గోష్ఠిగానం; 7.30 (ఆ); 7.45 సంస్కృతి భారతి ప్రభావము: సదకవితాశాఖపై-ప్రసంగం, వై. మానవవాచా; 8.0 అపురూప కీర్తనలు; 8.15 దాసిపల్లి పిచ్చయ్య – రాగం, తానం, పల్లవి; 9.0 (ఆం. వా); 9.15 ఉపన్యాసములు: కర్మసిద్ధాంతం – ప్రసంగం, పాటిబండ అప్పారావు (ఆం); 9.30 (ట్రూ.కి); 10.0 ప్రసారి సమాప్తి.

మద్రాసు (ఎ): 211.3 మీటర్లలో ఉ॥ 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 టి. ఎస్. రాజలక్ష్మి (గా); 8.0 (ఆం. వా); మధ్యాహ్నం 12.30 (త); 1.40 (హిం. వా); 1.50 (త); 4.30 (త); సాయంత్రం 5.30 ఆర్. జానకి (గా); 6.0 (ఆం. వా) – స్థానిక ప్రకటనలు, ధరలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6.25 తిరువనంతపురం ఎస్. ఎస్. మణి భాగవతార్ (గా); 7.0 (ట్రూ. కి); 7.30 విద్యార్థుల కార్యక్రమం (ఆం); 7.50 (త); 8.30 మచ్చార్ గుడి ఆర్. సాంబశివన్ (గా); 9.0 (ఆం.వా); 10.30 ప్రసారి సమాప్తి.

మద్రాసు (బి): 270.3 మీటర్లలో ఉ॥ 7.0 (తె. వా)–వాతావరణసూచన; 7.15 (త); మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (త); 1.30 (ఆం. వా); 1.40 (త); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్యానుభవ (క్లా); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం (ఆం); 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సాయంత్రం 6.15 ప్రాంతీయ వార్తలు; 6.25 (ట్రూ. కి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 జంత్రిసమ్మేళనం; 8.0 వైకం సరస్వతి; 9.15 శ్రావణసుందరి; నాటిక-రచన: గోరాశాస్త్రి; 9.30 కె. ఆర్. గణపతి (వే), ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ (వ); ఎస్. వి. ఎస్. నారాయణన్ (మృ); 10.30 ప్రసారి సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (త); 7.0 (తె. వా); 7.15 ఆర్. స్వామినాథన్ (గా); 7.45 గ్యానీ, బృందం (భ); 8.0 (ఆం. హిం. వా); 8.30 బెంగాలీబాయ్ (ఖయాల్, యమన్ బిల్వల్); మధ్యాహ్నం 12.30 (త); 1.0 (త); 1.50 (తె. వా); 2.0 విద్యార్థుల కార్యక్రమం; సాయంత్రం 5.30 సంగం నరసయ్య (గీతావళి); 5.45 సంగీతసాధన; 6.0 కొత్త కాంతులు: సాహిత్య కార్యక్రమం-కథానిక: టి. బాలగంగాధరరావు; కావ్యప్రపంచంలో: పువ్వులు-ప్రసంగం, అడపా రామకృష్ణారావు; 6.30 (త); 6.40 సానికి ప్రకటనలు; 6.45 గ్రామసీమ-గీతావళి: గంధం నరసయ్య; 7.0 (తె. వా); 7.15 గ్రామసీమ-కోరన కన్నీరు: రూపకం-రచన: టి. హేమలతాదేవి; విశేషాలు, ధరలు, కపటి కార్యక్రమం. వాతావరణం; 8.0 ప్రసంగం (హిం); 8.15 శ్రోతల ఉత్తరాలను జవాబులు: 8.20 బెంగాలీబాయ్ (ఖయాల్, ఖుష్ కల్యాణ్); 8.50 భావ్‌సాహెబ్ దీక్షిత్ (తబ్లా); 9.0 (ఆం. ఉ. వా); 9.30 భావ్‌సాహెబ్ దీక్షిత్ (తబ్లా); 9.45 గ్యానీ, బృందం (భ); 10.0 బెంగాలీబాయ్ (ఖయాల్, మాల్కౌంస్); 10.30 ప్రసార సమాప్తి.

## రేపల్లె తాలూకా గీతపనివారి సత్యాగ్రహం

రేపల్లె, ఆగస్టు 16—రేపల్లె తాలూకా గీతపనివారల కార్యకర్తల సమావేశం నిన్న జిల్లా కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు (బి. ఎ. బి. ఎల్.) గారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి అన్ని పార్టీల కార్యకర్తలు హాజరై గీతపనివారల పరిస్థితులు, ప్రభుత్వ వైఖరిని చర్చించి, గీతపనివారి సత్యాగ్రహాన్ని యీ నెల 24 తేదీనుంచి జరుపుటకు తీర్మానించి తాలూకా కార్యవర్గ సంఘం అధ్యక్షులుగా శ్రీ ఈ మూర్తి ఆదెమ్మ గారిని, కార్యదర్శిగా శ్రీ యూ గర్ల భీమయ్య గారిని మరి 15 మంది సభ్యులను నియమించారు.

N. C. Z
స్వీట్ పోటాటో
స్కిమ్ మిల్క్ పౌడర్
శ్రేష్ఠతకు, మంచి ప్యాకింగుకు మిక్కిలి ప్రసిద్ధి, ప్రజాదరణ గాంచిన పాలగుండ. అందరు దిగుమతిదారుల ద్వారా ధారాళంగా, సక్రమంగా లభిస్తుంది. అతి పరమైన ధరలకు అమ్మబడుతున్నది.
ఉత్పత్తి చేసేవారు:
నేషనలు కో ఆపరేటివ్ జూవెల్‌వర్ కూప్ సెంట్రల్ ఆమ్‌సర్‌డామ్ (హాలెండ్)
80 ప్యాక్టరీలను కంట్రోలు చేస్తూ పాల నుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88,440 టన్నుల చొప్పున ఉత్పత్తి చేసే బ్రహ్మాండమైన సహకార సంస్థ.
N C Z
ఇండియాలో సోర్ ఏజెంట్లు:
టి. టి. కృష్ణమాచారి అండ్ కో, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ.


ఒక్క రాత్రిలో మలబద్ధాన్ని మాయంచేస్తుంది
BROOKLA